
నవభూమి
వరంగల్
అనుబంధం
28 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



## ఓటర్ల జాబితాపై
# అభ్యంతరాల వెల్లువ



**మహబూబాబాద్, –నవభూమి:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఇటీవల విడుదల చేసిన గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాలో తప్పులు చోటు చేసుకున్నాయి.వార్డుల వారీగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాకపోవడం, మరికొన్ని వార్డుల్లో ఒకే కుటుంబ సభ్యుల ఓట్లు ఇతర వార్డుల పరిధిలోకి వెళ్లాయి. కొన్ని చోట్ల భర్తకు ఒక వార్డు, భార్యకు మరో వార్డులో ఓట్లు వీటిని మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఎన్నికల సంఘం ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు తప్పులపై అభ్యంతరాలను స్వీకరించారు. ఆ ఫిర్యాదులను జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించి సవరణ చేయాల్సిందిగా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 978 అభ్యంతరాలు రాగా బుధవారం వరకు 956 ఫిర్యాదులను పరిష్కరించారు. గురువారంతో సవరణల గడవు తీరనుంది. 28న తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నారు.బీఎల్‌వోలదే బాధ్యత ఓటర్ల జాబితా రూపకల్పనలో క్షేత్రస్థాయిలో బీఎల్‌వోదే కీలక బాధ్యత. ఇంటింటికి వెళ్లి సమగ్రంగా విచారించి ఓటర్లను నమోదు చేయాలి. ఆ సమయంలో మృతి చెందినవారి పేర్లను తొలగించడం, ఇతర వార్డుల్లోకి ఓట్లు వెళ్లకుండా పరిశీలించి జాబితాను రూపొందించాలి. ప్రస్తుతం సవరించిన జాబితాను సమగ్రంగా పరిశీలించిన తర్వాతనే ముద్రణకు పంపిస్తే తుది జాబితాలో పొరపాట్లు జరగకుండా ఉంటాయి. ఒక్కరోజే సవరణకు గడువు ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాలో జరిగిన తప్పులపై వస్తున్న ఫిర్యాదులను విచారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ తెలిపారు. ఫిర్యాదులపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తూ మార్పులు, చేర్పులు చేయాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. తప్పులు లేకుండా తుది జాబితాను విడుదల చేస్తామన్నారు.

## మండలంలో పలు గ్రామాలలో
# డ్రై డే కార్యక్రమాలు






## స్వచ్ఛందంగా గుంతలు పూడ్చుకున్న
# గ్రామస్తులు





**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయతీ లో గల ఎర్రగుంటపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ వేసే ముందు గ్రామంలోని సీసి రోడ్లను పగులగొట్టి అందులో నుండి పైపు వేయడం జరిగింది.కానీ ఆ గుంతలను కాంట్రాక్టర్ కాంక్రీట్ తో పూడ్చడం మర్చిపోయారు. ఆ గుంతల వలన ఎంతో మంది బైక్ ల పై నుండి కిందపడి గాయాల బారిన పడ్డారు.ఇది గమనించిన ఎర్రగుంటపల్లి గ్రామం లోని కొంత మంది యువకులు,పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి స్వంత డబ్బులతో కంకర, ఇసుక,సిమెంట్ బస్తాలు తీసుకవచ్చి కొన్ని గుంతలను పూడ్చడం జరిగింది.గుంతల మయ మైన రోడ్ ను కంకర సిమెంట్ తో క్లియర్ చేసిన యువకులను పలువురు అభినందించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కళోత్సవాలు





**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున మండల స్థాయి కళోత్సవాలను నిర్వహించారు.మండల స్థాయి నుంచి ఆరు విభాగాల్లో జిల్లా స్థాయికి ఆరుగురిని ఎంపిక చేయడం జరిగింది.ఈ కల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కాటారం మండల విద్యాధికారి శ్రీదేవి, సభాధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ల ఆధ్వర్యంలో మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు,కేజీబీవీ గురుకుల పాఠశాలలు పాల్గొన్నాయి.ఈ కళోత్సవంలో జిల్లాకు గ్రూప్ డాన్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల సౌమ్యబృందం, పాటల పోటీల విభాగం లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల దామరకుంట బాలిక మార్త, చిత్ర లేఖనంలో తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కాటారం గీత్విక,కథలు చెప్పేపోటీలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు దామరకుంట బాలిక జే.దమయంతి,వాయిద్య సంగీతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుడు జి.సాత్విక్ జిల్లాకు ఎంపిక కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సతీష్,ప్రతాప్ నాయక్,రాజారాం నాయక్,పద్మజ, విజయలక్ష్మి,ఇందిరా వ్యవహరించారు.ఈ కార్య క్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సమ్మయ్య, కవిత,రజిత,సుజాత,రాజు నాయక్,శ్రీధర్,సద్గుణ మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### విద్యాశాఖ జిల్లా అధికారి,కే.రాము

**జనగామప్రతినిధి సెప్టెంబర్** (27)బీ) వి ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఏంతో అభినందనీయమని జిల్లావిద్యాశాఖ ఆధికారి కే.రాము అన్నారు.శుక్రవారం జిల్లా లోని పాలకుర్తి మండలం గూడూరు గ్రామ జిల్లాపరిషత్ హైస్కూల్లో విఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినగొడుగులపంపిణీ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు గొడుగులనుఆయనచేతులమీదుగాపంపిణీచేశారు.ఈసందర్భంగా, జిల్లావిద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవని నమ్మిన ఎందరో మహానుభావులు ప్రజలకుఎంతగానోసేవచేస్తుంటారన్నారు. విఆర్.ఫౌండేషన్వ్యవస్థాపకుడుమొలుగూరియాకయ్య కూడా అదే కోవలోకొస్తారన్నారు. యాకయ్య సమాజ సేవ చేయడం చాలాసంతోష కరమ న్నారు.విఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు గొడు గులను పంపిణీ చేయడం హర్షనీయమన్నా రు.విఆర్ ఫౌండేషన్ చేపట్టబోయేకార్యక్రమా లలో ప్రతిఒక్కరి భాగస్వామ్యంఅవసరమని తెలిపారు.యాకయ్య ఫౌండేషన్ పేరుపైఅనే క సంక్షేమ,సామాజిక,సాంస్కృతిక కార్యక్ర మాలునిర్వహించాలని సూచించారు.సుమారు 200పైగా విద్యార్థులకుగొడుగులపంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోమండలవిద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, హైస్కూల్ హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు రమేష్ బాబు, నిర్మల,దయాకర్ రెడ్డి, చంద్రమోహన్, యాదగిరి,మధుకర్ తదితరులుపాల్గొన్నార%బ



### మండలంలో పలు గ్రామాలలో

# డ్రై డే కార్యక్రమాలు

- పోతుల్వాయి,లక్ష్మీపూర్, బస్వాపూర్ గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు
- ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన









**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు గ్రామాల్లో కాటారం వైద్యాధికారిణి డాక్టర్.ఎం మౌనిక ఆదేశాను సారంగా అన్ని సబ్ సెంటర్లలలో,గ్రామాలలో డ్రై డే,స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గంగారం, దామరకుంట,చింతకాని,బస్వాపూర్, కొత్తపల్లి,ఇబ్రహీంపల్లి, ధన్వాడ,శంకరంపల్లి, కొత్తపల్లి, కాటారం,గారెపల్లి గ్రామాలలో శుక్రవారం రోజున డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు.పోతుల్వాయి, లక్ష్మీపూర్,బస్వాపూర్ గ్రామాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరాలలో వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది.డ్రై డే కార్యక్రమాలలో,స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల,పరిసరాల పరిశుభ్రతల పట్ల అవగాహన కల్పించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి వ్యాధులు రావని ప్రజలకు తెలియజేశారు.మురికి గుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు పుట్టి పెరుగుతాయని తెలియజేశారు.ఇంటి చుట్టూ మురికి గుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే పూడ్చివేయాలని,కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ కవర్లు,పాత టైర్లు ఉంటే తీసివేయాలని సూచించారు.కూలర్లలో నీరు మారుస్తూ ఉండాలని,పూల కుండీలలో ఉన్న నీటిని కూడా తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని,దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని, త్రాగునీటిని కాచి వడబోసిన చల్లార్చిన పిదపనే త్రాగాలని,దోమ తెరలు వాడాలని,కిటికీలకు జాలీలు వేసుకోవాలని, తలుపులకు కూడా జాలి డోర్స్ పెట్టుకోవాలని అవగాహన కల్పించారు.జెట్ బిళ్ళలు వాడాలి అని తెలియజేశారు.ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల లో ఏంఎల్ఏచ్ పి డాక్టర్,గీత,డాక్టర్ సుమన్ హెల్త్ సూపర్వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం లు సరళ విజయలక్ష్మి,కె.రజిత మేడిపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ రాకేష్,ఆశా వర్కర్ లు లక్ష్మి ,శారద,రజిత,సంధ్య,కే.లక్ష్మి గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు

## బాపూజీ కృషి భావితరాలకు నిత్య స్ఫూర్తి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ(నవభూమి ప్రతినిధి)సెప్టెంబర్27** ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ కృషి భావి తరాలకు నిత్య స్ఫూర్తని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కొనియాడారు.శుక్రవా రం వెనుకబడిన తరగతులశాఖ జిల్లా అధి కారి బి.రవి%శ్రీ%ధర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్రర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్లు పాల్గొని మాట్లాడారు.ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజీ109వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి.జ్యోతి ప్రజ్వ లన చేశారు.స్వాతంత్ర్యపోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేకఉద్యమం, ప్రత్యేక తెలం గాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖపాత్ర పోషించి దేశసేవకు అంకిత మైనవ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీమనకెంతో ఆదర్శమన్నారు.చేనేత ఉత్పత్తుల క్రయ ,విక్రయాల కోసం మొట్టమొదటగా సహకార సంఘాలని కొండా లక్ష్మణ్ ఏర్పాటు చేసార న్నారు.స్వదేశివస్త్రాలప్రాముఖ్యతనుతెలియ జేస్తూ.చేనేత సంఘాలను బలోపేతంచేసార న్నారు.ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా కూడా నిరంతరం ప్రజాసేవ కోసం తపించిన బాపూజీ ఆశయసాధనకు మనందరం కృషి చేయాలన్నారు.బాపూజీచరిత్ర బావితరాల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా సంబంధిత పుస్తకాలను మనజిల్లా గ్రంధాల యంలో అందుబాటులో పెడతామన్నారు ప్రతినెలజరుగుతున్న మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా.వారి గురించి మనకి ఎన్నోవిషయాలు తెలుస్తు న్నాయని ఇలానిత్యం వారిని స్మరించు కోవ డం మంచిఅవకాశమన్నారుఈకార్యక్రమం లో జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది,వివిధశాఖలకు చెందిన అధి కారులు,వివిధ బీసీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కాటారంలో రజక కులస్థుల ఆవేదన

### జయంతి రోజున చాకలి ఐలమ్మ విగ్రహానికి అవమానం

### కాటారం రజక సంఘం సభ్యుల ఆవేదన



**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:**చాకలి కులమని అవమాన పరిచే విధంగా,ప్రభుత్వ అధికారులు కాటారం సెంటర్లో గురువారం రోజున జరిగిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు అధికారిక ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా హాజరు కాకుండా,కనీసం కాటారం మండల కేంద్రంలో ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో కూడా నివాళు లర్పించకుండా కావాలని విస్మరించారని, కేవలం మేము బట్టలు ఉతుక్కొని మురికి తీసేవారిమని వివక్షతోటే మా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముట్టు కోవడానికి కూడా ఎవరు రాలేదని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మరొకసారి ఇలాంటి వివక్షను మాపై చూపిస్తే, అధికారులపై కుల అహంకార ధిక్కరణ క్రింద, జిల్లా కలెక్టర్ కు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు మర్యాద ఇచ్చి పుచ్చుకోవాలని కాటారం రజక సంఘం నుండి విజ్ఞప్తి చేస్తున్నాం అని పేర్కొన్నారు.

## మహిళ,శిశు,దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

**జనగామ(నవభూమి ప్రతినిధి)సెప్టెంబర్ 27** మహిళలు,శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ.చేపట్టారు.అక్టోబర్1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం చేపట్టిన వారోత్స వాలలో భాగ%శీ%గా జిల్లా కేంద్రంలోని నెహ్రు పార్క్ నుండి ఆర్టీసీ చౌరస్థా వరకు వయో వృద్దుల హక్కులపై ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈర్యాలీని జనగామ రెవిన్యూ డివిజనల్ అధికారి డి కొమురయ్య జెండా ఊపి ప్రారంభించారు.చౌరస్తా సర్కిల్ నందు పాల్గొన్నవారితోప్రతిజ్ఞచేయించారు.ఈకార్య క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిఎంహెచ్వో రవీందర్ గౌడ్, జెడ్పి సీఈవో సరిత,జనగామ ఏసిపి పార్థసారథి,ఎస్సై చెన్నకేశవ,జిల్లాకమిటీ సభ్యులు, జిల్లా అసో సియేషన్స్ ,సిడిపిఓ రమాదేవి, అనాథ వృద్ధ ఆశ్రమాలనిర్వాహకులు లక్ష్మన్, ఫీల్డ్ రెస్పా న్స్ ఆఫీసర్ రాజు, సఖి రేణుక, డి సి పీ యు సిబ్బంది, సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు, ఎ బీ వీ జూనియర్ కాలేజీ విద్యార్థి, విద్యర్థినీలు, అంగన్వావాడి టీచర్స్, జిల్లా సంక్షేమ కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# వరద కాల్వలనూ వదల్లేదు

**భూపాలపల్లి :న్యూస్‌టుడే,** జిల్లాలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వరద కాల్వలు పూడ్చివేసి విలువైన భూములను కొందరు కబ్జా చేస్తున్నారు.భూపాలపల్లి నుంచి గణపురం మండలం చెల్పూరు శివారు వరకు ఇదే పరిస్థితి. వరద కాల్వలతోపాటు చెరువు శిఖం భూములను సైతం కొందరు రియల్టర్లు ప్లాట్లుగా విభజించి, విక్రయాలు చేపట్టారు. ఇటీవల కొందరు చెరువు శిఖం భూముల్లో అక్రమంగా కట్టడాలు చేపట్టినా నీటి పారుదలశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. చెరువు శిఖం, వరద కాల్వల్లో నిర్మించుకున్న కట్టడాలను కూల్చివేయకుంటే, భవిష్యత్తులో అధిక వర్షాలు పడితే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తమవుతోంది.కుందూరుపల్లి సమీపాన వరద కాలువను ఆక్రమించి గోడ నిర్మాణం టాస్క్‌ఫోర్స్ బృందం ఏదీ? భూపాలపల్లి పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ, సీలింగ్, అసైన్డు, చెరువు శిఖం, వరద కాల్వల భూములు కబ్జాకు గురవుతున్నాయి. వీటిపై నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని నియమించారు. చెరువు శిఖం భూములు కాపాడాల్సిన ఈ బృందం పెద్దగా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిన దాఖలాలు లేవు.మంజూరునగర్‌లో పాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గోరంట్లకుంటకు సంబంధించిన వరద కాలువ కబ్జాకు గురైంది. సుమారుగా 15 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ వరద కాలువ మూడు, నాలుగు మీటర్లే ఉంది.ఇదే జాతీయ రహదారికి ఆనుకొని మైసమ్మ గుడి ఆలయం సమీపంలో దాదాపుగా 25 నుంచి 30 మీటర్ల వెడల్పు ఉన్న వరద కాలువను ఓ రియల్టర్ అక్రమించుకుని నాలుగు మీటర్లకు కుదించి సిమెంట్‌తో గోడ నిర్మించారు.కుందూరుపల్లి ఏఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద కాలువను పూర్తిగా అక్రమించుకుని ఓ వ్యక్తి చుట్టూ గోడ నిర్మించారు. దీంతో వరద కాలువ పక్కనే అంతర్గత రోడ్డు గతేడాది కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురైంది.సింగరేణి ఏరియా ఆసుపత్రి ముందు భాగంలో, రిలయన్స్ పెట్రోల్ బంకు సమీపంలో, కేటీకే 5వ గని ఆర్చి ప్రాంతంలో వరద కాల్వలు కబ్జాకు గురయ్యాయి. ఈ వరద కాలువలపైనే కొందరు అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారు.చుట్టూ ఇనుప కంచె నిర్మిస్తే మేలు వరద కాల్వలు, శిఖం, ప్రభుత్వ భూముల చుట్టూ అక్రమణకు గురికాకుండా ఇనుప కంచెలు ఏర్పాటు చేస్తామని గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్‌లు తెలిపారు. కానీ ఎక్కడ కూడా లేవు కదా కనీసం ఇవి ప్రభుత్వ భూములని బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైన జిల్లా వ్యాప్తంగా చెరువు శిఖం, ప్రభుత్వ, సీలింగ్ భూముల చుట్టూ ఇనుప కంచెలు ఏర్పాటు చేసి విలువైన ప్రభుత్వ





భూములను రక్షించాల్సిన అవసరం ఉంది.మొత్తం సర్వే చేస్తాం బసవ ప్రసాద్, నీటి పారుదల శాఖ డీఈ గణపురం మండలం చెల్పూరు నుంచి భూపాలపల్లి మున్సిపాలిటీ వరకు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వరద కాల్వలు సర్వే చేయించి, అక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో నిబంధనల ప్రకారం ఎవరూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టకూడదు. కొత్తగా ఇళ్ల నిర్మాణాల కోసం నీటి పారుదల శాఖ అధికారుల నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) ఉంటేనే ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వాలని ఇటీవల పురపాలక కమిషనర్‌కు నివేదించాం.

# రుణమాఫీకి అన్నదాతల నిరీక్షణ

**ములుగు, –నవభూమి:** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.అర్హత ఉన్నా.. మాఫీ వర్తించని రైతులకు ఎదురుచూపులతోనే కాలం గడిచిపోతోంది. రుణమాఫీ కోసం ఆయా మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో వేల సంఖ్యలో మాఫీ వర్తించని రైతులు కార్యాలయానికి వచ్చి తమ తమ దరఖాస్తులు సమర్పించారు. ఇంత వరకు వాటిగురించి ఎలాంటి నిర్ణయం రాకపోవడంతో.. తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు.వేల సంఖ్యలో అర్జీలు మాఫీకాని రైతులు వారి సమస్యను వివరిస్తూ.. వేల సంఖ్యలో రైతులు మండల వ్యవసాయాధికారుల వద్ద విన్నవించారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 2,436 మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.2 లక్షల పైన రుణం పొంది మాఫీ వర్తించని రైతులతో పాటు రూ.లక్ష, రూ.50 వేలు, రూ.1.50 లక్షల రుణమాఫీ జరగని అన్నదాతలున్నారు. వ్యవసాయ అధికారి కార్యాలయం, బ్యాంకు నుంచి ఎప్పుడు సమాచారం వస్తుందోనని వీరంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో వ్యవసాయ అధికారులు సైతం ఎలాంటి సమాచారం ఇవ్వలేకపోతున్నారు. రూ.2 లక్షల పైన రుణం ఉన్న కుటుంబాలకు సంబంధించి ప్రతి రోజు వ్యవసాయాధి కారులు కుటుంబసభ్యులను ఏకం చేస్తూ ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు. ఇతర సమస్యలకు సంబంధించి ప్రభుత్వం ఒక యాప్‌ను విడుదల చేయాల్సి ఉండగా, అది ఇంతవరకు విడుదల కాకపోవడంతో కార్యాలయాల్లోనే దరఖాస్తులన్నీ మూలుగుతున్నాయి.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్తాం..సురేశ్, జిల్లా వ్యవసాయాధికారి రుణమాఫీకి సంబంధించి కుటుంబసభ్యుల గ్రూపింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇది చివరిదశకు చేరుకుంది. ఆధార్ అనుసంధానానికి సంబంధించి కొన్ని సమస్యలుంటే పరిష్కరించాం. రైతుల నుంచి వివిధ రకాల కారణాలతో మాఫీ వర్తించలేదని వచ్చిన దరఖాస్తులను భద్రపరుస్తున్నాం. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకుసాగుతాం.

